# యౌవనుడా! ఎంజాయ్ యువర్ లైఫ్

## ఎంజాయ్ అంటే ?

బీర్లతో బార్లలో గడపడం. బాయ్ ఫ్రెండ్స్ తో, గర్ల్ ఫ్రెండ్స్ తో తిరగడం. చాటింగ్, డేటింగ్, బైక్స్ మీద చక్కర్లు కొట్టడం, సినిమాలు, షికార్లు, సిగరెట్లు, ఖైనీలు, గూట్కాలు.... ఇట్లా ఎన్నెన్నో. అవును! యవ్వనం తిరిగి రాదు కదా? నీ యవ్వనంలో నీకు నచ్చినట్లుగా ఎంజాయ్ చెయ్. నీకున్న కోరికలన్నీ తీర్చుకో. ఏది కావాలంటే అది చూడు. నీ కన్నులు నీ ఇష్టం, కన్నులు చూడడానికే కదా? అయితే? ఒక్క విషయం మాత్రం మరచిపోవద్దు. నీవు ఏదయితే చేసావో? అది మంచిదైనాసరే! చెడ్డదైనా సరే! తీర్పు నుండి మాత్రం ఎట్టి పరిస్థితులలోనూ తప్పించుకోలేవు. “యౌవనుడా, నీ యౌవనమందు సంతోషపడుము, నీ యౌవనకాలమందు నీ హృదయము సంతుష్టిగా ఉండ నిమ్ము, నీ కోరికచొప్పునను నీ దృష్టియొక్క యిష్టము చొప్పునను ప్రవర్తింపుము; అయితే వీటన్నిటినిబట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపక ముంచుకొనుము”. ప్రసంగి 11:9; ఇంతకీ,

## ఎటువైపు నీ చూపులు?

- అమ్నోను చూపులు చెల్లెలు మీదకు మళ్ళాయట. చింతాక్రాంతుడై తన కోరిక చేత చిక్కిపోతున్నాడట.

  2 సమూ 19:2 ; చివరకి తాను కోరుకున్నట్లే చేసాడు. ఫలితం? ప్రాణం కోల్పోయాడు.

- చిన్న కుమారుని చూపులు రంగుల ప్రపంచం మీదకు మళ్ళాయట. ఏమయ్యింది? ఫలితం? పందులపొట్టే ఆహారం. లూకా 15:16;
- దేవునిచేత ఏర్పరచబడిన సంసోను చూపులు వేశ్య మీదకు మళ్ళాయట. (న్యాయాధి 16:1); ఏమయ్యింది? సింహాన్ని సహితం చీల్చివేసినవాడు, పచ్చి గాడిద దవడ ఎముకతో వెయ్యి మందిని చంపినవాడు, మూడు వందల నక్కలను పట్టుకొని శత్రువులు పొలాలను నాశనం చేసినవాడు, ఇప్పుడు, ఏ కళ్ళు అయితే ఆ వేశ్యను చూసాయో? ఆ రెండు కళ్ళూ పెరికి వేయబడ్డాయి. దాగోను దేవతకు బలి పశువుగా నిలబడ్డాడు.

- దీనా చూపులు లోకం మీదకు మళ్ళాయట. దీనా ఆ దేశ కుమార్తెలను చూడాలనుకుంది. ఏమయ్యింది? ఆది 34:1; ఆ దేశ రాజకుమారుడు ఆమెను చూసాడు, పాడుచేసాడు. తద్వారా దీనా అన్నలు హంతకులుగా మార వలసివచ్చింది.

## ఒక్కసారి ఆలోచించు!!

వీళ్ళంతా లోకాన్ని ఎంజాయ్ చేద్దాం అనుకున్న వాళ్ళే. కాని వారి అంతం ఎట్లా వుంది? నీ జీవితం సంతోషంగా, సాఫీగానే సాగిపోతుందిలే అనుకొంటున్నావా? కాని, దాని అంతం మాత్రం ఘోరంగా వుంటుంది. ఆ దినాన్ని మాత్రం తప్పించుకోలేవు. అల్పకాల సుఖ భోగాలను చూసుకొని నిత్య రాజ్యాన్ని కాళ్ళతో తన్నేస్తావా? యోసేపు పవిత్రమైన జీవితాన్ని జీవించ గలిగాడు. ఇస్సాకు దేవుని కోసం అర్పణగా మారడానికి సిద్ధపడ్డాడు. యెఫ్తా కుమార్తె దేవునికోసం అర్పణగా మార్చబడింది. వారి జీవితాలు ధన్యమయ్యాయి. చివరిగా ఒక్క మాట! ఆనందం ఎక్కడ వుందో తెలుసా? అది యేసయ్యలోనే. యేసయ్యలో ఆనందం సమాధానకరమైనది. అది శాశ్వతమైనది. యౌవనుడా! ఎంజాయ్ చెయ్ యేసయ్యతోనే!!